మేళ్లచెర్వు జాతరకు నిధులివ్వాలి

కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 10 : స్థానిక స్వయంభూ శంభు లింగేశ్వరస్వామి ఆలయంలో మార్చి 8 నుంచి 12 వరకు మహా శివరాత్రి జాతర జరుగనున్నది. ఈ సందర్భాన్ని పుర స్కరించుకుని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని శనివారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మేళ్లచెర్వు కాంగ్రెస్ నాయకులు కలిసి జాతరకు రూ.50 లక్షలు మంజూరు చేయాలని కోరారు. అలాగే మేళ్లచెర్వు, గుండ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల మరమ్మతులు, మండల కేంద్రంలో రూ.50 లక్షలతో షాదీఖానా మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. విజ్ఞప్తులకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు హుజూర్‌నగర్ క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

● మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

నేరేడుచర్లలో నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

నేరేడుచర్ల, ఫిబ్రవరి 10 : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 243, 244 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో అర్హులైన పేద ప్రజలకు 126 గజాలా ఇంటి స్థలం కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందివ్వాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని చౌరస్తా వద్ద సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో నిరుపేదలతో కలిసి ధర్నా నిర్వహించారు. అలాగే స్థానిక పరిశ్రమల్లో 70 శాతం స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సెక్రటరీ సభ్యుడు గోపినపల్లి వెంకటేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అనిల్, పార్టీ డివిజన్ కన్వీనర్ పల్లన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు సయ్యద్, పీవైఎల్ జిల్లా నాయకుడు వాసా కరుణాకర్ పాల్గొన్నారు.

కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల

చైర్ పర్సన్ ప్రమీల, వైస్ చైర్మన్ కోటేశ్వర్‌రావుకు నియామకపత్రం అందజేస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

కోదాడ టౌన్, ఫిబ్రవరి 9 : కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా సామినేని ప్రమీల ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం పట్టణంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన సమావేశానికి 29 మంది కౌన్సిలర్లు హాజరై చైర్‌పర్సన్‌గా ప్రమీల, వైస్ చైర్మన్‌గా కందుల కోటేశ్వర్‌రావుకు మద్దతు తెలిపారు. మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉండగా ఒకరు మరణించారు. 29 మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరయ్యారు. ప్రత్యేక అధికారిగా, ప్రొసిడింగ్ అధికారిగా ఆర్డీఓ సూర్యనారాయణ సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌కు ధ్రువపత్రాన్ని అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు.

చలో నల్లగొండకు రైతులు తరలిరావాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్‌పీ రజాక్

మద్దిరాల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్‌పీ రజాక్

మద్దిరాల, ఫిబ్రవరి 10 : కృష్ణానదీ జలాలపై తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడుకోవడానికి ఈ నెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు మండలంలోని రైతులందరూ తరలి రావాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఎస్‌పీ రజాక్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేఆర్ఎంబీని కేంద్రానికి అప్పగించడంపై కాంగ్రెస్ అనుసరిస్తున్న మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ కేసీఆర్ సారథ్యంలో నిర్వహించే సభకు పార్టీలకు అతీతంగా రైతులు తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి సూరినేని నర్సింహారావు, జిల్లా నాయకులు దుగ్యాల రవీందర్‌రావు, గుడ్ల వెంకన్న, కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, తీగల వెంకన్న, రావుల వెంకన్న, వడ్డాణం మధుసూదన్, శిరంశెట్టి వెంకన్న, దామెర్ల వెంకన్న, లావుడ్య వెంకన్న, మారెల్లి యాకయ్య, గుండ్ల నాగయ్య, తొనుకునూరి రమేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★సూర్యాపేట హైటెక్ బస్టాండు దగ్గరలో మానస నగర్ పరిధిలో 233.00 Sq.yds గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్, వెంటనే సంప్రదించండి: 7386961090
NTW-323257

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

COMMERCIAL FOR SALE
★సికింద్రాబాద్, S.D. రోడ్, స్వప్నలోక్-సూర్యకిరణ్ కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210.
NT-319436

CHANGE OF NAME
★I, REHANA JAMEEL (Old Name), R/o. H.No. 4-11-260/1/A, Abbasiya Clv., Devarkinda Road, Nalgonda Town Dist., TS. Changed My Name as REHANA PARVEEN (New Name), W/o. Mohammed Jameel Ahmed.
NT-311610

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్గొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | ధనవరం: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుస్తలే: 9182777638

పీఎం విశ్వకర్మ యోజనపై అవగాహన కల్పించాలి

● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

విశ్వకర్మ పథకంపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వెంకట్రావ్

సూర్యాపేట, ఫిబ్రవరి 10 : విశ్వకర్మ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 17 నుంచి పథకంపై అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో విశ్వకర్మ పథకంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ కులస్తులైనా చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారో వారు ఈ పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులకు శిక్షణ ఇచ్చి పనిముట్లను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం బ్యాంకుల నుంచి రుణాలను అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 3,916 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులు చేయాల్సిన వారు సీఏస్‌సీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ సురేశ్, పరిశ్రమల శాఖ జీఎం తిరుపతయ్య, డీపీఓ యాదయ్య, ఎల్‌డీఎం బాపూజీ, కమిటీ సభ్యులు బొబ్బ బాగ్యారెడ్డి, సలిగంటి వీరేందర్, యశ్వంత్, శ్రీచరణ్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమాళిపై సిబ్బందికి సమగ్ర శిక్షణ

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం సిబ్బందికి కావాల్సిన శిక్షణను సమర్థవంతంగా ఇవ్వాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు నియోజకవర్గాల్లో పూర్తిస్థాయి శిక్షణ అందించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేయడం వల్లే అవార్డు వచ్చిందని తెలిపారు. ఇప్పుడు అదే విధంగా కష్టబడి పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రమేశ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

చివ్వెంల : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంతో పాటు వల్లభాపురం గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గృహజ్యోతి సర్వేను తర్వగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీఓ గోపి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు రజినీ, రాము, కృష్ణ పాల్గొన్నారు.

ఈ 12న గడ్డిపల్లి కేవీకేలో రైతు సదస్సు

గరిడేపల్లి, ఫిబ్రవరి 10 : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 12న ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు కేవీకే ఇన్‌చార్జి పీసీ దొంగరి నరేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యంత్ర ప్రదర్శన, అధిక దిగుబడి సాధించేందుకు సూచనలు, సలహాలు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులతో చర్చా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఉద్దమ్‌సింగ్ గౌతం, అటారీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల నివారణ : డీఎంహెచ్‌ఓ కోటాచలం

గరిడేపల్లి : సర్వారంలో మెడికల్ క్యాంప్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

గరిడేపల్లి, ఫిబ్రవరి 10 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించుకోవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. మండలంలోని సర్వారం గ్రామంలో డెంగ్యూ కేసులు నమోదవుతున్నందున నిర్వహిస్తున్న మెడికల్ క్యాంప్‌ను జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్యగౌడ్‌తో కలిసి శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మురుగు నీటి కాల్వలను, వాటర్ ట్యాంక్ గేట్ వాల్వ్‌లను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య లోపం కారణంగా జ్వరాలు ప్రబలుతున్నట్లు తెలిపారు. దాంతో ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రత, వ్యాధులపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అంతకు ముందు గరిడేపల్లి పీహెచ్‌సీని పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సంతోష్‌కుమార్, శృతి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్‌రాజు, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలాజీ, ఏఎన్‌ఎం అనిత, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

హుజూర్‌నగర్ : జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌ఓ కోటాచలం తెలిపారు. హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో ఇటీవల జ్వరాలతో బాధపడుతున్న వారి రక్త నమూనాలను సూర్యాపేట ల్యాబ్‌లో పరీక్షించగా 17 మందికి డోమల్ ద్వారా వ్యాప్తి చెందిన వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి చికిత్స అందించినట్లు తెలిపారు. సర్వారం గ్రామంలో పారిశుధ్య లోపించినందునజ్వరాలు ప్రభలినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల అల్పాహారానికి దాతల చేయూత

జాన్‌పహాడ్‌లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందచేస్తున్న ఎంపీపీ గోపాల్, నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నాయకులు

పాలకవీడు, ఫిబ్రవరి 10 : మండలంలోని జాన్ పహాడ్, పాలకవీడు, బొత్తలపాలెం గ్రామాల్లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం, స్టడీ మెటీరియల్‌ను దాతల సహకారంతో అందించినట్లు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చల్లా ప్రభాకర్‌రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. జాన్‌పహాడ్ పాఠశాల విద్యార్థులకు దాత ఎంపీపీ గోపాల్ రూ.5 వేలు, జడ్పీటీసీ మాలోతు బుజ్జీ మోతీలాల్ రూ.5 వేలు, సుబ్బారావు రూ.5 వేలు, బొత్తలపాలెం విద్యార్థులకు దాత పాలిశెట్టి వెంకటేశ్వర్లు రూ.6 వేలు, పాలకవీడు విద్యార్థులకు యాదా ఈశ్వరయ్య రూ.6 వేలు అందచేయగా ఆయా పాఠశాల హెచ్‌ఎంలకు అందచేసినట్లు తెలిపారు. అలాగే దాత దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అందజేసిన స్టడీ మెటీరియల్‌ను ఆయా పాఠశాల విద్యార్థులకు అందజేసినట్లు వెల్లడించారు. ఆయా కార్యక్రమాల్లో క్లబ్ నాయకులు బట్టు మధు, సుంకరి క్రాంతి కుమార్, జిలకర రామస్వామి, హెచ్‌ఎంలు శ్రీరాంరెడ్డి, వెంకటేశ్వర్లు, ఉపేందర్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్, వెలిదండ పూర్వ విద్యార్థులు శౌరి, ఇతర మిత్రుల సహకారంతో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమాన్ని క్లబ్ మాజీ అధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్‌తో కలిసి నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్, విద్యా సంబంధ సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కనకయ్య పాల్గొన్నారు.

కోదాడ పబ్లిక్ క్లబ్ కార్యవర్గం

నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 10 : కోదాడ పట్టణ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాయం పట్టాభి రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వేనేపల్లి సత్యనారాయణ, కార్యదర్శిగా బొల్లు రాంబాబు, జాయింట్ కార్యదర్శిగా చింతలపాటి చంద్రశేఖర్, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. కార్యక్రమంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, వంగవీటి రామారావు, రావేళ్ల సీతారామయ్య, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

గుండ్లపహాడ్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గుండ్లపహాడ్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ గోపాల్

పాలకవీడు, ఫిబ్రవరి 10 : మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ గోపాల్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మోతీలాల్, వాజిద్, మలమంటి వీరనారాయణ, ముండ్ల మట్టయ్య, వీరబాబు, కోటేశ్వర్‌రావు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

మోతె, ఫిబ్రవరి 10 : మండలంలోని బుర్కచర్ల ప్రభుత్వ పాఠశాలలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు, గోల్‌తండా హెచ్‌ఎం సుంకర సురేశ్ నోట్ పుస్తకాలను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో బుర్కచర్ల పాఠశాల హెచ్‌ఎం వెంకన్న, సింహాద్రి, ఎన్.రాము, ఎండీ మజీద్ పాల్గొన్నారు.

కులగణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంప్రభు

నూతనకల్, ఫిబ్రవరి 10 : రాష్ట్రంలో కుల గణన చేపట్టిన తర్వాతే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కుల గణన చేపడుతామని చెప్పిన మాటకు సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. సమావేశంలో సంఘం నాయకులు బ్రహ్మండ్లపల్లి భవానిశంకర్, బోల్క కోమరయ్య, బ్రాహ్మండ్లపల్లి మధు, ఉప్పుల లింగరాజు, చామకూరి రమేశ్, గురులింగం, మల్లయ్య, నవీన్, సైదులు, నాగయ్య పాల్గొన్నారు.

పక్కాగా మహాలక్ష్మి దరఖాస్తుల విచారణ

చౌటపల్లిలో దరకాస్తులను పరిశీలిస్తున్న తాసీల్దార్ మంగా రాథోడ్

మఠంపల్లి, ఫిబ్రవరి 10 : ప్రజా పాలన కార్యక్రమంలో మహాలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న దరకాస్తుల విచారణను పకడ్బందీగా నిర్వహించాలని తాసీల్దార్ మంగా రాథోడ్ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో దరఖాస్తుల విచారణ వేగవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఎంపీఓ ఆంజనేయులు, మండల ప్రత్యేకాధికారి సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి బియ్యం అందజేత

నేరేడుచర్ల, ఫిబ్రవరి 10 : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పట్టణ మహిళా అధ్యక్షురాలు కందిబండ వాసంతి శనివారం స్థానిక వృద్ధాశ్రమానికి బియ్యం, పండ్లు, కూరగాయలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య నాయకులు రాచకొండ శ్రీనివాస్‌రావు, అరిణె అరుణకుమారి, పాల్వాయి రమేశ్, రాధిక, నటరాజ్, కోటేశ్వరరావు, భాగ్యలక్ష్మి, విజయ పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్‌పై కౌన్సిలర్ భర్త దాడి

● మున్సిపల్ కార్యాలయం ముందు ఉద్యోగుల ఆందోళన
● చర్యలు తీసుకోకుంటే విధులు బహిష్కరిస్తామని హెచ్చరిక

మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 10 : విధుల్లో ఉన్న ఉద్యోగులపై సూర్యాపేట పట్టణ 7వ వార్డు కౌన్సిలర్ కుంభం రేణుక భర్త రాజేందర్ దుర్భాషలాడి దాడి చేసినట్లు బాధితులు, సహ ఉద్యోగులు తెలిపారు. ఈ ఘటన శనివారం జరిగింది. గృహజ్యోతి పథకం అర్హుల నమోదులో భాగంగా పట్టణంలోని 7వ వార్డులో నలుగురు ఆర్పీలు, ఇద్దరు అంగన్‌వాడీ టీచర్లు, ఆర్ఓ జ్ఞానేశ్వరితో పాటు బిల్ కలెక్టర్ జానిమియా ప్రజల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడకు వచ్చిన కౌన్సిలర్ భర్త రాజేందర్ బిల్ కలెక్టర్ జానిమియాకు తెలియకపోవడంతో పలుకరించలేదు. దాంతో ఆగ్రహం చెందిన రాజేందర్ బిల్ కలెక్టర్‌తో పాటు ఆర్ఓను దుర్భాషలాడాడు. విషయం మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి దృష్టికి వెళ్లగా ఆయన సూచనతో బిల్ కలెక్టర్ పొరపాటు జరిగిందని చెప్పేందుకు రాజేందర్ వద్దకు వెళ్లగా రాజేందర్ బిల్ కలెక్టర్‌పై చేయి చేసుకున్నట్లు తెలిపారు. దాడిని తీవ్రంగా ఖండించిన మున్సిపల్ ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజేందర్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే సోమవారం నుంచి విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు ఆర్ఐ జ్ఞానేశ్వరి, బిల్ కలెక్టర్ జానిమియా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ఐ శివ రాంరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, మున్సిపల్ ఏఈలు, ఆయా శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వెజిటబుల్ డే

పాఠశాలలో వెజిటబుల్ వేడుకలో పాల్గొన్న చిన్నారులు

నడిగూడెం, ఫిబ్రవరి 10 : నడిగూడెంలోని శ్రీ సాయి పబ్లిక్ పాఠశాలలో శనివారం వెజిటబుల్ డే ను ఘనంగా నిర్వహించారు. అన్ని రకాల కూరగాయలు, ఆకుకూరలతో విద్యార్థుల ప్రదర్శన అలరించింది. ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు రమ్య, రజియా, లక్ష్మి, వైదేహి, మల్లికా, హనిఫా, వీరయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

విద్యార్థులతో ఉపాధ్యాయులు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 10 : మండలంలోని కూచిపూడితండా ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా అలరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన వారికి హెచ్‌ఎం బహుమతులు అందించారు.

హుజూర్‌నగర్ సీఐగా చరమందరాజు

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 10 : హుజూర్‌నగర్ సీఐ (సివిల్)గా చరమందరాజు నియమితులయ్యారు. ప్రస్తుత సీఐ రామలింగారెడ్డి డీఎస్‌బీకి బదిలీ అయ్యారు. ఈ మేరకు ఐజీ (మల్టీ జోన్-2 హైదరాబాద్) కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఎఫ్ఎల్‌సీని పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా నోడల్ అధికారి తిలైవి

సూర్యాపేట, ఫిబ్రవరి 10 : పార్లమెంట్ ఎన్నికల కోసం ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్‌సీ (ఫస్ట్ లెవల్ చెకింగ్) ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా నోడల్ అధికారి బి.తిలైవి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోదాంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌తో కలిసి ఎఫ్ఎల్‌సీని పరిశీలించి మాట్లాడారు. జిల్లాలోని ఈవీఎం గోదాంలో భద్రపరిచి ఉన్న 1,867 వీవీ ప్యాట్స్, 2,811 బ్యాలెట్ యూనిట్లు, 1,747 సీయూలకు ఎఫ్ఎల్‌సీ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం కార్యదర్శి సత్యం మృతి

నేరేడుచర్ల, ఫిబ్రవరి 10 : సీపీఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి, మండలంలోని సోమారం గ్రామానికి చెందిన దోరేపల్లి సత్యం శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని పార్టీకి చెందిన పలువురు నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శేఖర్‌రావు, జిల్లా కమిటీ సభ్యుడు కొదమగుండ్ల నగేశ్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, కేవీపీఎస్ జిల్